ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
16-08-2024
శుక్రవారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | సంచిక : 342 | పేజీలు : 8 | వెల : 4
JB జయభేరి



... మిగతాది 2 లో

## అందరి శ్రేయస్సే మా లక్ష్యం

పదేళ్లుగా తెలంగాణ కోల్పోయిన స్వేచ్ఛను పునరుద్ధరించడమే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యతగా భావించామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. గోల్కొండకోట వద్ద ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశించి ప్రసగించారు. పాలకులు తప్పు చేస్తే నిలదీసే స్వేచ్ఛ తెలంగాణలో ఉందన్నారు. పరిపాలనలో లోటుపాట్లు ఉంటే సూచనలు, సలహాలు స్వీకరించే సౌలభ్యం కల్పించామని తెలిపారు. ప్రతి నిర్ణయంలో ప్రజాహితాన్ని చూస్తున్నామని... లోతైన సమీక్షలతో మంచి చెడులను విశ్లేషించామన్నారు. మెజారిటీ వర్గాల ప్రయోజనాలే ప్రామాణికంగా పాలన చేస్తున్నామని.. ఇంతటి వ్యవస్థలో లోటు పాట్లు ఉండొచ్చని... మా నిర్ణయాలలో తప్పు జరిగితే సరిదిద్దుకుంటున్నామన్నారు. ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ సంయమనం పాటిస్తున్నామని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యం అన్న స్పృహ, స్ఫూర్తితో పాలన చేస్తున్నామన్నారు.

## దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది

» రాష్ట్రపతి ముర్ము..



✍ జయభేరి, న్యూ ఢిల్లీ:

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జాతిని ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తూ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ ఉంటుందని రాష్ట్రపతి ముర్ము అన్నారు. మేకిన్ ఇండియాకు అధికప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం జీ 20 సదస్సును విజయవంతంగా నిర్వహించింది. ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నామంటూ. వాతావరణంలో వచ్చే విపత్తులు సమస్యలుగా మారాయన్నారు. 80 కోట్ల మందికి రేషన్ ఉచితంగా ఇచ్చామన్నారు. అన్నదాతల వల్లదేశం శుభిక్షంగా ఉందన్నారు.

## ఎర్రకోట పై జెండా ఎగురవేసిన ప్రధాని నరేంద్ర మోడీ



✍ జయభేరి, న్యూ ఢిల్లీ:

ఎర్రకోటపై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. సాయుధ బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించిన ప్రధాని నరేంద్ర మోడీ ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసారు. అనంతరం ప్రధాని జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. భారత ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకం. 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా అభివృద్ధి పథంలో వెళ్తున్నాం. 40 కోట్ల మంది స్వాతంత్ర్యాన్ని సాధిస్తే ఇప్పుడు 140 కోట్ల మంది ఎంతైనా సాధించవచ్చు. గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు.

## సీతారామ ఎత్తిపోతల పంప్ హౌజ్ పైలాన్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పుసుగూడెంకు సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. అయనకు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్,జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తదితరులు స్వాగతం పలికారు. ములకలపల్లి మండలం పూసుగూడెంలో సీతారామ ఎత్తిపోతల పంప్ హౌస్ కు చేరుకున్న సీఎంకు అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. రెండవ పంప్ హౌస్ సందర్శన అనంతరం..రెండవ పంప్ హౌస్ వద్ద పైలాన్ ఆవిష్కరించి, స్విచ్ ఆన్ చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. డిస్పాచ్ ఛానల్ వద్ద గోదావరి జలాలకు పుష్పాలను జల్లి స్వాగతం పలికిన ఎం.రేవంత్,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల,పొంగులేటి,ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వాగతం పలికారు. ప్రాజెక్టును ప్రారంభించి రైతాంగానికి అంకితం చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

... మిగతాది 2 లో



## సంక్షేమం.. అభివృద్ధి నా రెండు కళ్లు

✍ జయభేరి, విజయవాడ, ఆగస్టు 15:

సమాజమే దేవాలయంగా ప్రజలే దైవుళ్లు అన్న ఎన్టీఆర్ పిలుపు మేరకు పాలన సాగుతుందన్న సీఎం చంద్రబాబు. సింపుల్ గవర్నమెంట్ ప్రజలకు చేరువగా ఉంటూ సేవలు అందించడమే తమ లక్ష్యమన్నారు. అందులో భాగంగానే సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడించి సరికొత్త విధానాలతో ప్రజలకు మంచి చేస్తున్నామన్నారు. 60 ఏళ్లలో జరిగిన పరిణామాలతో సవాళ్లతో రాష్ట్ర ప్రయాణం సాగింది. నవ్యాంధ్రకు రాజధాని లేని స్థితిలో పాలన ప్రారంభించాం. ఎక్కడ కూర్చోవాలో తెలియని అనిశ్చిత్తి నుంచి పాలన ప్రారంభించాం.

...మిగతాది 2 లో

## కొత్తగా 75 వేల మెడికల్ సీట్లు



✍ జయభేరి, న్యూఢిల్లీ, ఆగస్టు 15:

వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో అదనంగా 75 వేల సీట్లు కల్పిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఎర్రకోట మీదుగా స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం ఇచ్చిన ఆయన ఈ

...మిగతాది 2 లో




## అగ్రిగోల్డ్ కేసు...

» నీళ్లు నమిలిన పోలీసులు

✍ జయభేరి, విజయవాడ, ఆగస్టు 15:

అగ్రిగోల్డ్ కేసులో ఏపీ పోలీసుల దర్యాప్తు తీరుకు అద్దం పట్టే ఘటన విజయవాడ ఏసీబీ కోర్టులో జరిగింది. డిపాజిటర్ల నుంచి వేల కోట్ల రుపాయలు సేకరించి ముంచేసిన అగ్రిగోల్డ్ వ్యవహారంపై పదేళ్లుగా ఏపీ సీఐడి దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో నిందితులకు రిమాండ్ పూర్తి చేసుకుని బెయిల్‌పై బయటకు కూడా వచ్చేశారు. పదేళ్ల క్రితం మొదలైన కేసు దర్యాప్తు ఇప్పటికీ ఓ కొలిక్కి రాలేదు. తాజాగా సీఐడీ అటాచ్ చేసిన భూముల్ని అక్రమంగా రిజిస్టర్ చేసుకున్న వ్యవహారంలో మాజీ మంత్రి జోగి రమేష్ తనయుడు రాజీవ్

...మిగతాది 2 లో


## వేగంగా డీఎస్సీ అడుగులు



✍ జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 15:

త్వరలోనే తెలంగాణ డీఎస్సీ ఫలితాలు విడుదలయ్యే అవకాశం ఉంది. ఆలస్యం కాకుండా పరీక్షలు పూర్తి అయిన కొద్దిరోజుల్లోనే ప్రాథమిక కీతో పాటు రెస్పాన్స్ షీట్లను విద్యాశాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆగస్టు 20వ తేదీతో అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ కూడా పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో త్వరితగతిన ఫలితాలను కూడా ప్రకటించే యోచనలో విద్యాశాఖ ఉంది.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్... మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. ఆ వెంటనే షెడ్యూల్ ప్రకటించటంతో పాటు పరీక్షలను కూడా పూర్తి చేసింది. సాధ్యమైనంత త్వరగా కొత్త టీచర్ల సేవలను

...మిగతాది 2 లో



## ఆఫ్రికాలోని 13 దేశాల్లో విస్తరిస్తున్న ఎంపాక్స్

- గతేడాదితో పోలిస్తే మరణాలు 19శాతం ఎక్కువగా
- ఇప్పటి వరకు 14వేలకుపైగా కేసులు నమోదు
- మొత్తం ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య524 మంది
- హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## సీతారామ ఎత్తిపోతల పంప్ హౌజ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పుసుగూడెంకు సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. అయనకు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్,జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తదితరులు స్వాగతం పలికారు. ములకలపల్లి మండలం పూసుగూడెంలో సీతారామ ఎత్తిపోతల పంప్ హౌస్ కు చేరుకున్న సీఎంకు అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు.రెండవ పంప్ హౌస్ సందర్శన అనంతరం..రెండవ పంప్ హౌస్ వద్ద పైలాన్ ఆవిష్కరించి, స్విచ్ ఆన్ చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. డిస్పాచ్ ఛానల్ వద్ద గోదావరి జలాలకు పుష్పాలను జల్లి స్వాగతం పలికిన ఎం.రేవంత్,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల,పొంగులేటి, ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వాగతం పలికారు. ప్రాజెక్టును ప్రారంభించి రైతాంగానికి అంకితం చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సీఎం మాట్లాడుతూ..గత 10ఏళ్లుగా బీజేపీ ఈ దేశంలో అధికారంలో ఉంది. ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది,ప్రగతికి పునాదులు వేసింది కాంగ్రెస్ పార్టీ. బీజేపీ మత తత్వ పార్టీ. బీజేపీ అరాచకాలు మనం 10 ఏళ్లుగా చూస్తున్నాం. హర్ ఘర్ తిరంగ అని మోడీ ఒక క్యాంపెయిన్ మొదలు పెట్టారు. దేశ భక్తి ఉన్నట్లు బీజేపీ సర్టిపై చేస్తుందట. ఈ దేశానికి స్వాతంత్ర్యాన్ని, జాతీయ జెండాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ అవమానించింది. మూడు రంగుల జెండాను గౌరవించం అని చెప్పింది. ఒకే రంగు ఉండాలి అని చెప్పారు.. హిందువులు గౌరవించరు అని చెప్పారు. 2001 వరకు ఆర్ఎస్స్ పార్టీ ఆఫీస్ లో జాతీయ జెండా ను ఎగరవేయలేదు. నిజానికి ఈ దేశానికి మోడీ చేసింది ఏమీ లేదు. హర్ గర్ ను మోడీ మోసం చేశారు. ప్రతి కుటుంబానికి ఒక ఇల్లు అని మోసం చేశాడు. ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం అని మోసం చేశారు.ప్రతి రైతు కుటుంబాన్ని ఆదుకుంటాం అని మోసం.ఆంధ్ర రాష్ట్రంలో హర్ గర్ దోకా చేశారు. మణిపూర్ లో ఊచ కోత కోశారు. ఆంధ్రలో కూడా ప్రతి ఘర్ ను మోసం చేశాడు. ప్రత్యేక హోదా ఇస్తామని మోసం చేశాడు. విభజన హామీలను ఒక్కటి కూడా అమలు చేయలేదని అన్నారు. ఇవ్వాళ ఆంధ్రలో ప్రతి ఇంటిని మోసం చేశాడు.దేశంలో రాజ్యాంగం ప్రమాదంలో పడింది.రాజ్యాంగాన్ని మారుస్తాం అని అంటున్నారు. ఇవ్వాళ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి అనుకుంటే కాంగ్రెస్ అధికారంలో రావాలి. మన రాజ్యాంగం కాపాడాలి అంటే కాంగ్రెస్ అధికారంలో రావాలి. ఈ దేశంలో ఐక్యత మళ్ళీ రావాలి అంటే...ప్రగతికి పునాదులు పడాలి అంటే కాంగ్రెస్ అధికారంలో రావాలి. కాంగ్రెస్ రాకుంటే ఈ దేశం ఇబ్బందులు పడుతుంది. రాహుల్ జగన్ కలుస్తారు అనే విషయం అవాస్తవమని అన్నారు.

## సంక్షేమం.. అభివృద్ధి నా రెండు కళ్లు

ప్రజల సహకారం, మా అనుభవంతో నిలదొక్కున్నాం. సరికొత్త పాలసీలో 13.5 శాతం వృద్ధి రేటుతో సగర్వంగా నిలబడ్డాం. సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణం మెరుగు పరిచాయం. 201419 కాలంలో రాష్ట్రం అనూహ్యంగా దూసుకెళ్లింది. రాజధాని లేని రాష్ట్రమని బాధపడలేదు. సవాళ్లను అవకాశంగా తీసుకొని అమరావతిలో రాజధాని ఏర్పాటు చేసుకున్నాం. ప్రపంచం చర్చించుకునేలా నిలబడ్డాం. మనది రైతు ఆధారిత రాష్ట్రం, సాగునీటికి ప్రాధాన్యత ఇచ్చాం. జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం. 73 శాతం పనులు పూర్తిచేసాం. తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగి ఉంటే ఈసారికి పోలవరం పూర్తి అయ్యేది. రాష్ట్రం దూసుకుపోతున్న క్రమంలో 2019లో జరిగిన అధికార మార్పిడి రాష్ట్రస్థితిని మార్చేసింది. ఒక్కఛాన్స్ అంటూ అధికారం చేసిన వాళ్లు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారు. పెను ఉత్పాదం సృష్టించారు. ప్రజావేదిక ధ్వంసంతో ప్రారంభమైన పాలన ప్రజా రాజధాని అమరావతిని పురిట్లోనే చంపే ప్రయత్నం చేశారు. ల్యాండ్, శాండ్, ఇలా అన్నింటా దోపిడీ చేశారు. పోలవరం ప్రాజెక్టు నాశనం చేసి రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారు. అప్పులతో రాష్ట్ర ఆర్థిక స్థితిలో తీవ్ర సంక్షోభం సృష్టించారు. విభజనతో కంటే విధ్వంస పాలనతోనే ఎక్కువ నష్టపోయింది. ఐదేళ్ల పాలనతో విసిగిపోయిన ప్రజలు నిశ్శబ్ద విప్లవంతో కూటమికి పట్టం కట్టారు. అహంకార ప్రజాకంఠక ప్రభుత్వాన్ని ప్రజలు భూస్థాపితం చేశారు. మోదీ, తాను, పవన్ ఇచ్చిన ఎన్నికల నినాదాన్ని అర్థం చేసుకున్న ప్రజలకు అద్భుత విజయాన్ని అందించారు. ఎంతో నమ్మకంతో తమకు పట్టం కట్టారు. ఎన్నో ఆశలతో అండగా నిలబడ్డ ప్రజలకు స్వాతంత్ర్యం లభించింది. ప్రజలకు ఉపయోగపడే విధానాలు రూపొందిస్తాం. తొలి రోజు నుంచే సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలనకు శ్రీకారం చుట్టాం. నిర్వీర్యం చేసిన వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. ఏపీ బ్రాండ్ తిరిగి పొందే ప్రయత్నాల్లో ఉన్నాం. సింపుల్ గా హంగామాలకు దూరంగా ప్రజలకు దగ్గరంగా పాలన అందిస్తున్నాం. అధికారం అంటే ప్రజలకు సేవ చేయడం అని ప్రజల జీవితాలను మార్చాలని ఉద్దేశంతో ఐదు అంశాలపై సంతకాలు చేసి పాలన ప్రారంభించాం.

## అగ్రిగోల్డ్ కేసు...

మండల సర్వేయర్ రమేష్‌లను ఏసీబీ అరెస్ట్ చేసింది. విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో 2వేల గజాల స్థలాన్ని అక్రమంగా రిజిస్టర్ చేసి స్వాధీనంలోకి తీసుకున్నవైనాన్ని ఆధారాలతో బయట పెట్టడంతో దుమారం రేగింది. ఈ వ్యవహారంలో విజయవాడ టూటౌన్ పోలీసులు నిర్లక్ష్యం, ఏపీ సీఐడీ నిర్లిప్త వైఖరి, రాజకీయ నాయకులకు కొమ్ముకాసిన రెవిన్యూ,సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల వైఖరిని బయట పెట్టడంతో ఏపీ ప్రభుత్వం స్పందించింది. ఆ తర్వాత ఈ వ్యవహారంపై పెద్ద ఎత్తున దుమారం రేగడంతో రాష్ట్ర ప్రభుత్వం సిఐడి విచారణకు ఆదేశించింది. అదే సమయంలో అగ్రిగోల్డ్ డైరెక్టర్లు తమ భూమిని కబ్జా చేసినా పట్టించుకోవడం లేదని ఏపీ హైకోర్టును ఆశ్రయించడంతో సిఐడి అధికారులు మేల్కొన్నారు. సీఐడీ, ఈడీ అటాచ్‌మెంట్ లో ఉన్న భూములకు అగ్రిగోల్డ్ యజమానులు తమదిగా క్లెయిమ్ చేయడంతో అప్రమత్తం అయ్యారు. అగ్రిగోల్డ్ ఫిర్యాదుపై కేసు నమోదు చేస్తే సాంకేతిక ఎదురయ్యే చిక్కుల్ని ఆలస్యంగా గుర్తించారు. ఈ మొత్తం వ్యవహారంలో అగ్రిగోల్డ్ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్న పోలీస్ అధికారుల పాత్రపై కూడా అనుమానాలు ఉన్నాయి. భూముల కబ్జా వెనుక వారి సహకారం ఉండొచ్చనే సందేహాలు ఉన్నాయి. పోలీసులు కేసులు నమోదు చేయకుండా తాత్సారం చేయడానికి ఇదే అసలు కారణంగా తెలుస్తోంది. ఏపీలో సార్వత్రిక ఎన్నికల ఫలితాలతో మొత్తం వ్యవహారం తారుమారైంది. ఎన్నికలకు ముందే గత జనవరి నాటికి అంబాపురం గ్రామంలో ఉన్న భూమిని జోగి రమేష్ కుటుంబం తమ స్వాధీనంలోకి తెచ్చుకుంది. సర్వే నంబర్ 87లో ఉన్న అగ్రిగోల్డ్ భూముల్ని సర్వే నంబర్ 88లో జోగి కుటుంబం కొనుగోలు చేసిన భూమిగా పేర్కొంటూ ఫెన్సింగ్ వేశారు. ఇదంతా పథకం ప్రకారం చేశారు. ఆ తర్వాత విజయవాడ వైసీపీ కార్పొరేటర్ పగిడిపాటి చైతన్య రెడ్డి కుటుంబానికి చెందిన ఏడుగురికి విక్రయించినట్టు మరో రిజిస్ట్రేషన్ చేశారు. భూమి చేతులు మారినట్టు చూపించడానికే ఇలా చేశారు. ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వస్తే ఆ భూమిలో భారీ అపార్ట్‌మెంట్ నిర్మించాలని ప్రణాళిక రచించారు. విజయవాడ నగర శివార్లలో ఔటర్ రింగ్ రోడ్డు వెంబడి ఉన్న భూమి కావడంతో వెంటనే ఫ్లాట్లను విక్రయించేసి సొమ్ము చేసుకోవాలని ప్లాన్ చేశారు. ఇందుకు గ్రామ సర్వేయర్ నుంచి ఎమ్మార్వో వరకు అందరిని మేనేజ్ చేశారు.2014లో అగ్రిగోల్డ్ కుంభకోణం వెలుగు చూసిన తర్వాత 2015 నుంచి పలు ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి. ఏపీతో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించిన సిఐడి అధికారులు వేల ఎకరాల భూములు, వాటికి సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. 2017లోనే వాటిని సిఐడి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించి ఏపీ హోంశాఖ జీవో నంబర్ 133, జీవో నంబర్ 117 జారీచేసింది. అంబాపురం భూముల వ్యవహారంలో జోగి రాజీవ్‌ను అరెస్ట్ చేసిన తర్వాత సాయంత్రం ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు. ఈ క్రమంలో అగ్రిగోల్డ్ భూముల అటాచ్‌మెంట్‌కు సంబంధించి కోర్టు ఉత్తర్వులు చూపాలని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి హిమబిందు పోలీసుల్ని ప్రశ్నించారు. దీంతో ఏసీబీ సిఐ శివప్రసాద్ కోర్టులో తెల్లముఖం వేశారు. కోర్ట్ అటాచ్‌మెంట్ ఆర్డర్లు లేకుండా సిఐడి అటాచ్‌మెంట్ ఎలా జరుగుతుందనే ప్రశ్న తలెత్తడంతో దర్యాప్తు బృందం బిక్క ముఖం వేసింది. విచారణాధికారి సమాధానం చెప్పలేక మౌనంగా నిలబడ్డారు. కోర్టు హాల్లో ఉన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ కూడా తడబడ్డారు. అగ్రిగోల్డ్ కేసులు దర్యాప్తు చేస్తున్న అధికారులు కూడా ఏమి జరిగిందనే దానిపై వివరణ ఇవ్వలేకపోయారు. చివరకు కోర్టు హాల్లో ఉన్న న్యాయవాదులు పోలీసులకు అసలు విషయం చెప్పారు. ఏపీ డిపాజిటర్స్ ప్రొటెక్షన్ యాక్ట్ సెక్షన్ 3,4 ఆధారంగా ఏపీ హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసిందని, వాటిని గతంలోనే కోర్టు ధృవీకరించిందని చెప్పడంతో ఏసీబీ అధికారులు నాలుక కరుచుకున్నారు. అప్పటికప్పుడు ఏపీ డిపాజిటర్స్ యాక్ట్ పుస్తకాలను కోర్టులో సమర్పించారు. జీవో 117, 133లను జారీ చేసిన నేపథ్యం వివరించారు. ఇదంతా జరగడానికి రెండు గంటల సమయం పట్టింది.

మాజీ మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్‌ను కోర్టులో ప్రవేశ పెట్టే సమయంలో ఆసక్తికరమైన పరిణామాలు చోటు చేసుకున్నాయి. అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంలో అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 7 ప్రకారం అభియోగాలను నమోదు చేశారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో ఈ సెక్షన్లను వర్తింప చేశారు. కోర్టు విచారణ సందర్భంగా మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి జోగి తరపున ఏసీబీ కోర్టులో వాదనలు వినిపించారు. వైసీపీ లీగల్ టీమ్ జోగి తరపున న్యాయ సహాయం అందించేందుకు కోర్టుకు వచ్చారు.

# అందరి శ్రేయస్సే మా లక్ష్యం

✍ జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 15:

పదేళ్లుగా తెలంగాణ కోల్పోయిన స్వేచ్ఛను పునరుద్ధరించడమే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యతగా భావించామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. గోల్కొండ కోట వద్ద ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశించి ప్రసగించారు. పాలకులు తప్పు చేస్తే నిలదీసే స్వేచ్ఛ తెలంగాణలో ఉందన్నారు. పరిపాలనలో లోటుపాట్లు ఉంటే సూచనలు, సలహాలు స్వీకరించే సౌలభ్యం కల్పించామని తెలిపారు. ప్రతి నిర్ణయంలో ప్రజాహితాన్ని చూస్తున్నామని... లోతైన సమీక్షలతో మంచి చెడులను విశ్లేషించామన్నారు. మెజారిటీ వర్గాల ప్రయోజనాలే ప్రామాణికంగా పాలన చేస్తున్నామని.. ఇంతటి వ్యవస్థలో లోటు పాట్లు ఉండొచ్చని... మా నిర్ణయాలలో తప్పు జరిగితే సరిదిద్దుకుంటున్నామన్నారు. ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ సంయమనం పాటిస్తున్నామని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యం అన్న స్పృహ, స్ఫూర్తితో పాలన చేస్తున్నామన్నారు.

తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామన్నామని దాన్ని అక్షరాలా అమలు చేస్తున్నామని తెలిపారు రేవంత్ రెడ్డి. ఇచ్చిన మాట ప్రకారం ప్రజాపాలన సాగిస్తున్నామని... ప్రజలందరికీ సామాజిక న్యాయం, సమానావకాశాలు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. అమరుల ఆశయాలు, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా సాంస్కృతిక పునరుజ్జీవనం, ఆర్థిక పునరుజ్జీవనానికి సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రముఖ ప్రజాకవి అందెశ్రీ రాసిన "జయ జయహే తెలంగాణ..." గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించి తెలంగాణ సాధించుకొని దశాబ్ద కాలమైనా రాష్ట్ర గీతం లేని పరిస్థితిని భర్తీ చేశామన్నారు. ప్రజల ఆకాంక్ష అయిన తెలంగాణ రాష్ట్ర పేరును సూచించే సంక్షిప్త అక్షరాల విషయంలో TS స్థానంలో TGని తీసుకొచ్చామన్నారు. తాము అధికారం చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ పూర్తిగా విధ్వంసమై ఉందన్నారు. పదేళ్లలో ప్రభుత్వ అప్పు దాదాపు 10 రెట్లు పెరిగిందన్నారు. రాష్ట్ర ఆవిర్భావం టైంలో 75,577 కోట్లుగా ఉన్న అప్పు, గతేడాది డిసెంబరు నాటికి దాదాపు 7 లక్షల కోట్లకు చేరిందన్నారు. అప్పులను రీ స్ట్రక్చర్ చేయించే ప్రయత్నంలో ఉన్నామన్నారు. ఇటీవల అమెరికా పర్యటనలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో సమావేశమయ్యామని తెలిపారు. తక్కువ వడ్డీలతో రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చుకునే అంశంపై మా మధ్య సానుకూల చర్చలు జరిగాయన్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్ర ప్రజల నెత్తిన మోయలేని భారం మోపే పనులు మేం చేయబోమన్నారు. ఆర్థిక అవరోధాలు ఉన్నా ప్రతి ఇంటా సౌభాగ్యాన్ని నింపాలనే మహాసంకల్పంతో రూపొందించిన అభయహస్తం హామీలన్నీ తూ.చ తప్పకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రభుత్వంలో కుదురుకోక ముందే ఆర్థిక పరిస్థితిని అంచనా వేసుకోక ముందే ఆరు గ్యారెంటీలలో రెండింటిని అమలు ప్రారంభించామన్నారు. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే రెండు గ్యారెంటీల అమలు ప్రారంభించి చరిత్ర సృష్టించామన్నారు. ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి 2,619 కోట్ల రూపాయలు ఆదా చేశామని వివరించారు. రాష్ట్రంలో వైద్యం అందక ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదన్నది పేదవాళ్లు కూడా కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి వైద్యాన్ని పొందాలని ఆరోగ్యశ్రీకి పూర్వవైభవాన్ని



తెచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. దీన్ని మరింత పటిష్ఠంగా అమలుపరిచేందుకు ఆరోగ్యశ్రీ వైద్యచికిత్సల పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచామని గుర్తు చేశారు. కొత్తగా 163 చికిత్సలను ఇందులో చేర్చినట్టు వెల్లడించారు. ప్రస్తుతం 1835 చికిత్సలకు 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందుతుందని తెలిపారు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఆరోగ్యశ్రీ పథకం అమలు అవుతోందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో విస్తృత వైద్యసేవలు అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ప్రత్యేక డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు జారీచేసే చేస్తామని తెలిపారు. పౌరుల ఆరోగ్య సంబంధిత సమాచారం ఒకే చోట అందుబాటులో ఉంటే సులభంగా రోగనిర్ధారణ, సత్వర చికిత్సకు వీలుంటుందనే ఈ ఆలోచన చేశామన్నారు. 2014లో కాంగ్రెస్ అధికారం కోల్పోయే నాటికి గ్యాస్ ధర 410 రూపాయలు ఉంటేనేడు అది 1200లకు చేరిందన్నారు. అందుకే తిరిగి దాన్ని 500 రూపాయలకే ఇవ్వాలన్న సంకల్పంతో మహాలక్ష్మీ పథకం ఫిబ్రవరి 27న ప్రారంభించామన్నారు. 40 లక్షల మంది లబ్ధిదారులతో మొదలైన ఈ పథకం నేడు 43 లక్షల మందికి చేరిందన్నారు. పేదలకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించాలన్న భావనతో గృహజ్యోతి పథకం అమలు చేస్తున్నామన్నారు. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడే ప్రతి ఇంటికి ఉచిత వెలుగులు పంచుతున్నామని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ప్రస్తుతం 47 లక్షల 13 వేల 112 మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. వ్యవసాయరంగం అత్యంత ప్రాధాన్యత అంశంగా తమ ప్రభుత్వం ఉందన్నారు. అందుకే బడ్జెట్ లో 72,659 కోట్ల రూపాయలు కేటాయించామని గుర్తు చేశారు. రుణ భారంతో ఇబ్బంది పడ్డ రైతన్నలు తల ఎత్తుకొని దర్జాగా తిరిగే రోజులు వచ్చాయని పేర్కొన్నారు. వరంగల్ లో ప్రకటించిన రైతు డిక్లరేష ప్రకారం 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ విజయవంతంగా పూర్తి చేస్తున్నామన్నారు. ఈ పథకంలో అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందన్నారు. సాంకేతిక కారణాలతో ఎక్కడైనా చిన్న ఇబ్బందులు వస్తే... వాటిని పరిష్కరించే బాధ్యత ప్రభుత్వ వ్యవసాయ శాఖ తీసుకుంటుందని తెలిపారు. తొలిదశలో లక్ష రూపాయల వరకు ఉన్న రుణ మాఫీ సొమ్ము 6,098 కోట్ల రూపాయలను జూలై 18న రైతుల ఖాతాల్లో జమచేశామన్నారు రేవంత్. దీనివల్ల 11 లక్షల 50 వేల మంది రైతన్నలు రుణవిముక్తి పొందారన్నారు. రెండో దశలో 6,190 కోట్ల రూపాయలు జులై 30న జమ అయిందన్నారు. దీనివల్ల 6 లక్షల 40 వేల 823 మంది రుణ విముక్తి పొందారని తెలిపారు. ఇవాళ మూడో విడత మాఫీ ద్వారా ఒక అద్భుత ఘట్టాన్ని మనం ఆవిష్కరించుకోబోతున్నామని చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజే తెలంగాణ రైతుకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చిందని అభివర్ణించారు. ఈ కార్యక్రమంతో తమ జన్మ ధన్యమైందని భావిస్తున్నామన్నారు. 31 వేల కోట్లు ఖర్చు పెట్టి రైతును రుణ విముక్తుడిని చేశామన్నారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా పథకాన్ని ఎకరానికి 15 వేల రూపాయల చొప్పున అందిస్తామని హామీ ఇచ్చారు. అనర్హులకు, సాగులో లేని భూమి యజమానులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు రైతు బంధు పథకం కింద ఎకరాకు సంవత్సరానికి 10 వేల రూపాయలు చెల్లించారన్నారు. ఈ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని సక్రమంగా అమలు చేయాలన్న లక్ష్యంతో విధివిధానాలు రూపొందిస్తోందని తెలిపారు. ఏర్పాటు చేసిన ఉపసంఘం రాష్ట్రంలో పర్యటించి రైతులు, రైతు సంఘాలు, రైతు కూలీలు, మేధావుల అభిప్రాయాలు తీసుకొని విధి విధానాలు రూపొందిస్తోందన్నారు. అనంతరం పథకం అమలు చేస్తామని తెలిపారు. వరి సాగు చాలా విస్తారంగా జరుగుతోందన్న రేవంత్ పండిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాక రైతులు నష్టపోతున్నారన్నారు. అందుకే సన్న రకం వరి ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని నిర్ణయించినట్టు తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధరను కల్పిస్తూ, కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం. రైతుల సౌలభ్యం కోసం మొన్నటి రబీ సీజన్‌లో ధాన్యం సేకరణ కేంద్రాల సంఖ్యను 7,178కి పెంచామన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో చెల్లింపులు చేస్తున్నామని వివరించారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నాం. నకిలీ విత్తన అక్రమార్కులను ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తోందన్నారు. కేంద్రం అందిస్తున్న ఫసల్ బీమా యోజన పథకంలో చేరి రైతులకు పంటలబీమా పథకం వర్తింపచేస్తామన్నారు. రైతుల తరపున ప్రభుత్వమే బీమా ప్రీమియాన్ని చెల్లిస్తుందని తెలిపారు. రైతులకు పైసా ఖర్చు లేకుండా పంటలకు పూర్తిభద్రత కలుగుతుందన్నారు. రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలు, పంటల దిగుబడికి సంబంధించి శాస్త్రీయ పద్ధతులు తెలియజేయడానికి "రైతు నేస్తం" కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఉద్యాన పంటల సాగు, ఆయిల్ పామ్ సాగుకి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. రైతుల పాలిటశాపంగా మారిన ధరణి సమస్యలపై దృష్టి పెట్టామన్నారు. ధరణి అమలులో అవకతవకలు, లోపభూయిష్ట విధానాల కారణంగా రైతులకు ఎంతో కష్టం కలిగిందన్నారు. ధరణిలో అనేక అవకతవకలు జరిగినట్టుగా గుర్తించామని పేర్కొన్నారు. 'ధరణి సమస్యల పరిష్కారానికి 2024 మార్చి 1 నుంచి 15 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించామన్నారు. ధరణిలో సమస్యల పరిష్కారం, పరిష్కారం చేయలేనివి ఉంటే సదరు దరఖాస్తులను తిరస్కరిస్తే దానికి గల కారణాలను తప్పకుండా నమోదు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడించారు. పేద, బడుగు వర్గాల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లు పేరుతో నూతన గృహనిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించామని ప్రతీ నియోజకవర్గంలో కనీసం 3,500 ఇళ్ళ చొప్పున నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పేదలు ఇళ్ళు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు.

## 75 వేల మెడికల్ సీట్లు

ప్రకటన చేశారు. దేశవ్యాప్తంగా హెల్త్‌కేర్ రంగంలో సిబ్బంది కొరత ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ సమస్య తీర్చాలని ప్రభుత్వం ముందుకి ఎన్నో డిమాండ్‌లు వచ్చాయి. ఈ క్రమంలోనే మోదీ చేసిన ప్రకటన కీలకంగా మారింది. అడ్మిషన్‌ల కోసం ఎంతో డబ్బు ఖర్చు చేసి సీట్ రాక ఇబ్బంది పడుతున్న విద్యార్థులను ఉద్దేశించి ఈ ప్రకటన చేశారు మోదీ. ఇకపై ఈ ఇబ్బంది లేకుండా చూసుకుంటామని అన్నారు. గత పదేళ్లలో దాదాపు లక్ష వరకూ మెడికల్ సీట్‌లు పెంచామని స్పష్టం చేశారు. అయినా..ఏటా కనీసం 25 వేల మంది విద్యార్థులు విదేశాలకు వెళ్లి అక్కడ మెడిసిన్ చదువుతున్నారని అన్నారు. ఈ సమస్య లేకుండా వచ్చే ఐదేళ్లలో మెడికల్ సీట్‌లు పెంచాలని నిర్ణయించుకున్నట్టు వెల్లడించారు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ 88% మేర మెడికల్ కాలేజ్‌ల సంఖ్య పెరిగినట్టు ఆరోగ్యశాఖ వెల్లడించింది. 2014లో 387గా ఉన్న కాలేజీల సంఖ్య ఇప్పుడు 731కి పెరిగిందని స్పష్టం చేసింది. హాస్పిటల్స్ సంఖ్యనీ పెంచనున్నట్టు ఇప్పటికే మోదీ సర్కార్ ప్రకటించింది. అందుకోసం బడ్జెట్‌లో రూ.90 వేల కోట్ల నిధులు కేటాయించింది. ఇటీవల నీట్ పేపర్ లీక్ వ్యవహారంతో మెడికల్ సీట్‌ల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. అడ్మిషన్‌ల కోసం అడ్డదారులు తొక్కుతున్నారన్న వాదనలు వినిపించాయి. ఇదంతా సీట్ల సంఖ్య తక్కువగా ఉండడం వల్ల జరిగిందని వాదించిన వాళ్లూ ఉన్నారు. ఇప్పటికే ఈ కేసుని సీబీఐ విచారిస్తోంది. ఇకపై ఎప్పుడూ ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే...సీట్‌ల సంఖ్య పెంచడం సంగతి సరే మరి అక్కడ భద్రత సంగతేంటని ప్రశ్నిస్తున్నారు కొందరు నెటిజన్లు. కోల్‌కత్తాలో ట్రైనీ డాక్టర్ అత్యంత దారుణంగా అత్యాచారానికి గురై ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. రాజకీయంగానూ పెద్ద దుమారమే రేపింది. ముఖ్యంగా ఆమెపై అత్యాచారం జరిగిన తీరు అందరికీ తీవ్ర ఆగ్రహం కలిగిస్తోంది. అంత పాశవికంగా ప్రవర్తించిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ దేశవ్యాప్తంగా డాక్టర్‌లు నినదిస్తున్నారు. మహిళా భద్రత సంగతేంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు మోదీ చేసిన ప్రకటనతో "మెడికల్ సీట్‌లు పెంచడం కాదు. కాలేజీల్లో భద్రత పెంచండి" అని సోషల్ మీడియాలో కొందరు పోస్ట్‌లు పెడుతున్నారు. "సీట్‌లు పెంచి ఏం లాభం..? ఇలాంటి దారుణాలు జరగాలనేనా" అని ఘాటుగా స్పందిస్తున్నారు. "వైద్య విద్యను అంత ఖరీదు చేసేసి సీట్‌లు పెంచితే ఎవరికి ఉపయోగం" అని ఇంకొందరు వాదిస్తున్నారు.

**ఆకాశమే హద్దుగా ఎదుగుదాం**

మూడవసారి దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇచ్చిన ప్రజలకు మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. దేశంలో 60 ఏళ్ల తర్వాత వరుసగా మూడోసారి దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఒక పార్టీకి ప్రజలు కల్పించారని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదాల్లో తనకు ఒకే ఒక సందేశం కనిపిస్తోందన్నారు. ప్రతి వ్యక్తికి సేవ, ప్రతి కుటుంబానికి సేవ, ప్రతి ప్రాంతానికి సేవ చేస్తూ అభివృద్ధిలో కొత్త శిఖరాలు చేరుకోవాలనే సందేశం ప్రజలు ఇచ్చారన్నారు. ఇలాంటి తీర్పు ఇచ్చిన ప్రజలకు తాను కృతజ్ఞత తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు మోదీ. ప్రతి పని, సౌకర్యం కోసం ప్రభుత్వానికి చేయి చాచే పని లేదన్నారు ప్రధాని మోదీ. నేడు ప్రభుత్వం ఇంటింటికీ కుళాయి నీరు, గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తోంది. ఇవి చిన్నచిన్నవే అయినా ప్రపంచ దేశాల్లో భారతదేశ ప్రతిష్ట పెరిగిందన్నారు. 2947నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా మార్చేందుకు సూచనలు చేయాలని ప్రజలను కోరారు మోదీ. ఇప్పటికే వచ్చిన సూచనలు మన పౌరుల కలలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తున్నాయన్నారు. కొంతమంది భారతదేశాన్ని నైపుణ్యాల రాజధానిగా మార్చాలని సూచించారని పేర్కొన్నారు. మరికొందరు భారతదేశం తయారీ కేంద్రాలు కావాలని అన్నారు. దేశం స్వావలంబన సాధించాలని, గ్రీన్‌ఫీల్డ్ నగరాలు నిర్మించాలి, భారతదేశం సొంతగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించాలి ఇలా చాలా సూచనలు ప్రజలు చేశారు. వీటి కోసం మరింత కష్టపడి పని చేస్తామన్నారు. దేశ ప్రజలు చాలా ఆకాంక్షలతో ఉన్నారని ప్రధాని మోదీ అన్నారు. ప్రతి రంగంలో పనిని వేగవంతం చేయడంపై దృష్టి పెట్టామన్నారు. మార్పు కోసం అవసరమైన మౌలిక సదుపాయాలపై పని చేద్దామన్నారు. పౌరుల మౌలిక వసతులు పటిష్ఠం చేయాలని అభిప్రాయపడ్డారు. దీని వల్ల ప్రజల ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. గత దశాబ్ద కాలంలో రోడ్లు, రైల్వేలు, హైవేలు, పాఠశాలలు ,కళాశాలలు, ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, రెండు లక్షల పంచాయతీలకు ఆప్టికల్ ఫైబర్, నాలుగు కోట్ల పక్కా ఇళ్ల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలు కల్పించామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశ ప్రజల కోసం అవసరం లేని 1500కు పైగా చట్టాలు రద్దు చేశామని గుర్తు చేశారు. చిన్న చిన్న తప్పులకే జైల్లో పెట్టే చట్టాలు రద్దు అయ్యాయని వివరించారు. క్రిమినల్ లా మార్చామన్నారు. ఈజ్ ఆఫ్ లివింగ్ మిషన్ దిశగా అడుగులు వేయడానికి సహాయం చేయమని ప్రతిపక్షాలకు పిలుపునిచ్చారు. అంతరిక్ష రంగమే మనతో ముడిపడి ఉన్న భవిష్యత్తు అని మోదీ అన్నారు. అంతరిక్ష పరిశోధన రంగంలో చాలా మెరుగుపడ్డామన్నారు. వందలాది స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు. భారతదేశాన్ని బలోపేతం చేయడంలో ఈ అంతరిక్ష రంగం ముఖ్యమైందిగా అభివర్ణించారు. నేడు ప్రైవేట్ ఉపగ్రహాలు, రాకెట్లను ప్రయోగిస్తున్నారు. మన విధానం, ఉద్దేశాలు సరైనవి అయితే కచ్చితంగా మంచి ఫలితాలు లభిస్తాయని అన్నాకుతమపై నమ్మకంతో బాధ్యతల అప్పగించినప్పుడు భారీ సంస్కరణలు చేపట్టాం. మేము కేవలం చప్పట్లు కొట్టడం కోసం కాకుండా మార్పు కోసం సంస్కరణలు ఎంచుకున్నాం. బలవంతంగా సంస్కరణలు అణలు చేయడం లేదు, కానీ బలోపేతం చేయడానికి అమలు చేస్తున్నాం.

## వేగంగా డీఎస్సీ

వాడుకోవాలన్న ఉద్దేశ్యంతో సర్కార్ ఉంది. ఈ విషయంలో ఓ డెడ్ లైన్ కూడా పెట్టుకుని పని చేస్తోంది. అభ్యర్థుల నుంచి అభ్యంతరాలను స్వీకరణ పూర్తి కాగానే.. ఆ తర్వాత తుది కీని ప్రకటించనుంది. అనంతరం జనరల్ ర్యాంకింగ్ లిస్టును అందుబాటులోకి తీసుకురానుంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ తర్వాత... నియామక పత్రాలను అందజేయనుంది. దాదాపు తుది జాబితా ప్రక్రియ అంతా కూడా ఈ ఈనెలాఖరులోనే పూర్తి చేయాలని విద్యాశాఖ భావిస్తున్నట్లు తెలిసింది. డీఎస్సీ పరీక్షల ఫలితాలను త్వరగా విడుదల చేయాలనే యోచనలో విద్యాశాఖ ఉంది. సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవం ఉంది. ఈ సందర్భంగానే ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. కొద్దిరోజుల కిందట ఉపాధ్యాయ సంఘాల నేతలు ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యలతో పాటు కొత్త టీచర్ల నియామకాలపై కూడా చర్చ జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవంలోపు రిక్రూట్ మెంట్ పూర్తిఅవుతుందన్న విషయం చర్చకు వచ్చింది. నిజానికి డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని పలువురు అభ్యర్థులు కోరినప్పటికీ ప్రభుత్వం వెనకడుగు వేయలేదు. గ్రూప్స్ పరీక్షలపై నిర్ణయం తీసుకున్నప్పటికీ... డీఎస్సీ పరీక్షలను యథావిధిగా నిర్వహించింది. నిర్ణయించిన షెడ్యూల్ లోపే పరీక్షలను పూర్తి చేసి... కొత్త టీచర్ల రిక్రూట్ మెంట్ ప్రక్రియను పూర్తి చేయాలని భావించింది. మొత్తంగా చూస్తే... ఈ నెలాఖరులోపే ఫలితాలు వచ్చే అవకాశం కనిపిస్తోంది .ఈ నోటిఫికేషన్ లో భాగంగా మొత్తం 11,062 టీచర్ల పోస్టుల భర్తీకి ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 2,79,966 మంది అభ్యర్థులు అప్లై చేసుకున్నారు. జులై 18 నుంచి పరీక్షలు ప్రారంభమయ్యాయి. పోస్టుల వారీగా చూస్తే... 2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉండగా, 727 భాషా పండితులు, 182 పీఈటీలు, 6,508 ఎస్జీటీలు, స్పెషల్ ఎడ్యుకేషన్ 220 స్కూల్ అసిస్టెంట్లు, 796 ఎస్జీటీ ఉద్యోగాలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో ఈ ఎగ్జామ్స్ జరుగుతున్నాయి. రోజుకు రెండు విడతల్లో పరీక్షలను నిర్వహించారు. డీఎస్సీ పరీక్షలకు మొత్తం 2,79,957 దరఖాస్తు చేసుకోగా.. వీరిలో 87.61 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అంటే 2,45,263 మంది పరీక్షకు హాజరయ్యారు. దాదాపు 34,694 మంది అభ్యర్థులు పరీక్షలు రాయలేదు. అత్యధికంగా సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టులకు 92.10 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు.

## విస్తరిస్తున్న ఎంపాక్స్

ఆఫ్రికాలోని 13 దేశాల్లో ఎంపాక్స్ విస్తరిస్తున్నది. ఇందులో 96 శాతానికిపైగా కేసులో కేవలం కాంగోలో మాత్రమే గుర్తించారు. మరో వైపు కొత్తగా వెలుగులోకి వచ్చిన వేరియంట్.. మరింత వ్యాప్తి చెందుతున్నది. దాంతో మరణాల రేటు సుమారు 34శాతం ఉంటున్నది. ఆ క్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపాక్స్‌ను హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించింది. గత రెండేళ్లలో ఎంపాక్స్‌ను హెల్త్ఎమర్జెన్సీగా ప్రకటించడం ఇది రెండోసారి. కాంగోలో ఎంపాక్స్ రోజురోజుకు విస్తరిస్తున్నది. దాంతో పాటు చుట్టుపక్కల ఉన్న దేశాలకు సైతం అంటువ్యాధి సోకుతున్నది. ఎంపాక్స్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందని ప్రకటించింది. ఆఫ్రికాఖండంలో ఈ వైరస్‌కు వ్యాక్సిన్ పరిమిత సంఖ్యలో ఉండడం మరింత ఆందోళన కలిగిస్తున్నది. ఈ వారంలో ప్రారంభంలో ఆఫ్రికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ కంట్రోల్ ప్రకారం.. ఎంపాక్స్‌తో 500 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తూ.. వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు అంతర్జాతీయ సహాయం కోసం పిలుపునిచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ వైరస్ ఉధృతిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపాక్స్‌పై అందరూ ఆఫ్రికాతో పాటు ఇతర ప్రాంతాల్లోనే విస్తరించే ప్రమాదం ఉందన్నారు. వివిద దేశాల్లో అనేక రకాలుగా ఎంపాక్స్ వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ ఏడాది 13 దేశాల్లో ఎంపాక్స్ వైరస్ సోకినట్లు ఆఫ్రికా సీడీసీ వెల్లడించింది. మొత్తం కేసులు, మరణాల్లో 96 శాతానికిపైగా కాంగోలోనే ఉన్నాయి. గతేడాదితో పోలిస్తే కేసులు 160 శాతం, మరణాలు 19 శాతం ఎక్కువగా ఉండడం మరింత ఆందోళన వ్యక్తమవుతున్నది.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేసిన అధికారులు
- దేశ సేవలో ప్రతీ పౌరుడు పాలు పంచుకోవాలన్న వక్తలు




**జయభేరి, ఆగస్టు 15:**

మేడ్చల్ జిల్లా ఉమ్మడి శామీర్ పేట్ మండల వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇక శామీర్ పేట్ మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల ప్రత్యేక అధికారి సైదులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించగా, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ యాదగిరి రెడ్డి జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండల విద్యా వనరుల కేంద్రం వద్ద మండల విద్యాధికారి వసంతకుమారి జెండాను ఎగుర వేయగా, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో రమేష్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.
ఇక ఇరిగేషన్ కార్యాలయం వద్ద డీఈఈ శ్రీనివాస్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయం వద్ద సురేష్ రెడ్డి జెండాను ఎగురవేశారు,అదేవిధంగా మహిళ బ్యాంక్ వద్ద అధ్యక్షురాలు జాతీయ జెండాను ఆవిష్కరించారు, శామీర్ పేట్ రైతు వేదిక ఏఈవో రవి జెండాను ఆవిష్కరించగా, తూంకుంట మున్సిపాలిటీ వద్ద చైర్మన్ కారంగుల రాజేశ్వర్ రావు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.
అనంతరం మూడు చింతలపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల ప్రత్యేక అధికారి నాగజ్యోతి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించగా, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వెంకట నరసింహారెడ్డి మువ్వన్నెల జెండాను ఎగు రవేశారు. రైతు వేదిక వద్ద ఏవో కృష్ణవేణి జెండాను ఎగురవేశారు. అదే విధంగా మండలంలోని ఆయా గ్రామపంచాయతీల వద్ద ఆయా గ్రామ ప్రత్యేక అధికారులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. బ్రిటిష్ వారి కబంధ హస్తాలలో ఉన్న భారత దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందచేసిన సమరయోధుల త్యాగాలు వెలకట్టలేనివని ఈ సంధర్బంగా పలువురు పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరు తమ వంతు బాధ్యతగా దేశ సేవలో పాలు పంచుకోవాలని వారు పిలుపునిచ్చారు.



## ఉద్యోగులు కష్టపడి పనిచేస్తే తగిన గుర్తింపు ఉంటుంది

- శామీర్ పేట్ తహసిల్దార్ యాదగిరి రెడ్డి
- జూనియర్ అసిస్టెంట్ సురేష్ నాయక్ కు ఉత్తమ ఎంప్లాయింట్ మెంట్ అవార్డు
- సురేష్ నాయక్ కు అభినందనలు తెలిపిన తోటి ఉద్యోగులు

**జయభేరి, ఆగస్టు 15:**

మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న సురేష్ నాయక్ ఉత్తమ ఎంప్లాయి గా ఎంపికయ్యారు. దీంతో తోటి ఉద్యోగులు అదేవిదంగా తహసిల్దార్ యాదగిరి రెడ్డి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ యాదగిరి రెడ్డి మట్లాడుతూ జూనియర్ అసిస్టెంట్ సురేష్ తాను చేసే పని పట్ల నిబద్ధత తో వ్యవహరిస్తారని అతని కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని ఆయన అన్నారు. ప్రతీ ఉద్యోగి ఇదే విధంగా కష్టపడి పనిచేస్తే తగిన గుర్తింపు ఉంటుందనీ వారు పేర్కొన్నారు.

## సెలబ్రెటీ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- మువ్వన్నెల జెండాను ఎగురవేసిన క్లబ్ డైరెక్టర్ రోహిత్ రెడ్డి



**జయభేరి, ఆగస్టు 15:**

మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం లోని సెలబ్రెటీ క్లబ్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ డైరెక్టర్ రోహిత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన మహానుభావుల అడుగుజాడల్లో అందరూ నడుచుకోవాలని వారు పిలుపునిచ్చారు. అదేవిదంగా సెలబ్రెటీ క్లబ్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన బిజెపి నాయకులు

**జయభేరి, మేడ్చల్ :**



గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ నాలుగో వార్డ్ మాణిక్య రెడ్డి నగర్ లో లక్ష్మీ నగర్, ఏజీ కాలనీలో జాతీయ జెండాను ఆవిష్కరించిన బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి,4 వ వార్డ్ కౌన్సిలర్ అమరం సరస్వతి, అమరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన ఒక్కరోజే దేశభక్తిని చాటుకోవడం కాదు ఎల్లవేళలా దేశం పైన ప్రేమ భక్తి ఉన్న రోజునే మన దేశం ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలుస్తుంది ఎందరో త్యాగదనుల ఫలితంగా ఈరోజు మనకు ఈ స్వతంత్రం సిద్ధించింది మనం స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నాము దాన్ని ఇలాగే కాపాడుకుంటూ మన దేశ భక్తిని చాటుకోవాలి నేను నాది నా ఇల్లు అని కాకుండా మనము మనది మన దేశం అని ప్రతి ఒక్క పౌరుడు అనుకున్న రోజున ఈ దేశం ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలుస్తుంది దానికి మనమందరము కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు ఉషి గారి శ్రీనివాస్ బీజేవైఎం అధికార ప్రతినిధి కావేరి శ్రీధర్ బీజేవైఎం అధ్యక్షుడు బట్టికాడ విక్రమ్ జనరల్ సెక్రెటరీ సుంకు నవీన్ నాయకులు జైత్వాల కిషన్ ప్రవీణ్ అభిలాష్ నవనీత భారతి ఉషలక్ష్మి ,మాణిక్యరెడ్డి నగర్ కాలనీవాసులు ఏజీ కాలనీవాసులు బిజెపి నాయకులు, కార్యకర్తలు కాలనీవాసులు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**జయభేరి, మేడ్చల్ :**



ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని మేడ్చల్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు రాజిరెడ్డి అన్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఏనుగు రాజిరెడ్డి ఆధ్వర్యంలో గిర్మాపూర్ గ్రామంలో రైతులు, జవాన్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఎన్నో మైలు రాళ్లను దాటుకొని భారత్ ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన దేశాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్య సమరయో ధుల జీవిత గాథలను భారతీయులంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పాతురి ప్రభాకర్ రెడ్డి, మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కొండం ఆంజనేయులు, జిల్లా కిసాన్ మోర్చా కోశాధికారి బొక్క శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వంగేటి రవీందర్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు బొక్క శ్రీనివాస్ రెడ్డి, గుండ్ల బీరప్ప, బిజెపి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శులు లవంగ శ్రీకాంత్, జాకట ప్రేమ్ దాస్, బిజెపి నాయకులు వంగేటి హనుమంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బాల్ రెడ్డి, అనిల్ రెడ్డి, బాబుల్ రెడ్డి, బండి విష్ణు గౌడ్ , భిక్షపతి, ముక్కెర మురళీ, వంగేటి మల్లా రెడ్డి, కొండం రామకృష్ణ, రాఘవ రెడ్డి, అర్జున్, విష్ణు, జాకట బాలకృష్ణ, టిల్లు తదితరులు ఉన్నారు.

## మహానుభావుల త్యాగ ఫలమే నేటి స్వాతంత్ర్యం

- కుండ భానుచందర్

**జయభేరి, మేడ్చల్:**



దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను అర్పించారని, వారి త్యాగాల ఫలితమే మనమీనాడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని గుండ్లపోచంపల్లి యువనాయకుడు కుండ భానుచందర్ అన్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గుండ్లపోచంపల్లి అంబెడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాత్రంత్రం కోసం మారులైన వీరులకు సెల్యూట్ చేశారు. అనంతరం కుండ భానుచందర్ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం అహర్నిశలు కృషి చేసి ధన,మాన, ప్రాణాలును అర్పించిన అమరవీరులు అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ లాంటి ఎందరో ఆదర్శమూర్తులైన ఆత్మస్థైర్యాన్ని ప్రతి ఒక్కరూ పుణికి పుచ్చుకోవాలన్నారు. మన పెద్దలు అనేక పోరాటాలు చేసి వాళ్ల ప్రాణాలను సైతం పణంగా పెట్టి మనకు స్వాతంత్ర్యాన్ని తీసుకురావడంతో ప్రతి ఏడాది ఆగస్టు 15న మనము స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కిడిగాళ్ళ మహేష్, డప్పు నర్సింగరావు, డప్పు మహేష్, దొమ్మ లక్ష్మణ్, నరేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి అండగా ఉంటా

- బాధిత కుటుంబాలకు భరోసా సీఎంఆర్ఎఫ్ చెక్కులు
- ప్రజా సంబంధాల అధికారి(PRO) ఆలేటి రమేష్

**జయభేరి, కాప్రా :**

తను పుట్టిన ఊరి ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఎదురైన వారికి అండగా ఉండేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రజా సంబంధాల అధికారి ఆలేటి రమేష్ తెలిపారు . తన స్వగ్రామం చేర్యాల మండలం చుంచనకోట గ్రామంలో నేహా బేగం W/O ఫిరోజ్ (24,000/), ఆది రేణుక.W/o వెంకటేశంకి ( 18,000/) ముఖ్యమంత్రి సహాయ నిధి(CMRF) మంజూరు ఐన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడారు. వివిధ కారణాలు వల్ల అనారోగ్యంతో చికిత్స పొందిన బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా కొంత భరోసాగా ఉంటుందని ఆయన అన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- విద్యార్థులకు టై బెల్టులు అందజేసిన : మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి



**జయభేరి, ఆగస్టు 15:**

మూడు చింతలపల్లి మండలం కొల్తూరు గ్రామంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మూడుచింతలపల్లి మండల మాజీ వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఇందిరమ్మ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా కొల్తూర్ లోని ఉన్నత పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనీ విద్యార్థులకు టై, బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంగ్ల పాలకుల నాయకత్వానికి తెరదించి దేశ ప్రజలకు స్వాతంత్ర ఫలాలు అందచేసిన సమరయోధుల పోరాటం ఎనలేనిదని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు టై, బెల్టులు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శిల్పా యాదగిరి, నాయకులు జైపాల్ రెడ్డి, తాండూరి నర్సింహా, తిరుపతి రెడ్డి, కొండ నర్సింహా, శ్రీశైలం యాదవ్, నాలిక మల్లేష్, హతిక్, శంకర్ రెడ్డి, నాగిరెడ్డి, రామకృష్ణ రెడ్డి, నల్ల నర్సింహా, గిరిపల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- త్రివర్ణపతాకాన్ని ఎగురవేసిన సీఐ శ్రీనాథ్
- పోలీసులు అంకిత భావంతో పనిచేయాలి - సీఐ శ్రీనాథ్



**జయభేరి, ఆగస్టు 15:**

మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనాథ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీఐ మట్లాడుతూ 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతీ ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో త్యాగ మూర్తుల పోరాట ఫలితంగా మనకు స్వాతంత్ర్యం లభించిందని వెల్లడించారు. అదేవిధంగా పోలీసులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు, ఏఎస్ ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- విద్యార్థులకు షూస్, సాక్సులు అందచేసిన నిర్మాత మద్దుకుంట రాజశేఖర్



**జయభేరి, ఆగస్టు 15:**

విద్యార్థులు ఇప్పటి నుండే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని చిత్ర నిర్మాత మద్దికుంట రాజశేఖర్, దర్శకుడు కె.వి సాయికృష్ణలు అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శామీర్ పేట్ మండలంలో బొమ్మరాశిపేట్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులుకు ఉచితంగా షూస్, సాక్సులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి విద్యనభ్యసిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని తెలిపారు. ఇప్పటి నుండే విద్యార్థులు కష్టపడి చదివి అటు తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కమలాకర్, చైర్ పర్సన్ పుణ్యవతి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి కిష్టాపూర్ లోని విభ ఇంటర్నేషనల్ స్కూల్ లొ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జాతీయ జెండా ఆవిష్కరించగా అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చిన్నారులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు.

## స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో యువత సాగాలి

- ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ



**జయభేరి, కైకలూరు:**

స్వాతంత్ర సమరయోధుల గా స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, ఎంపీడీవో పి మల్లేశ్వరి, రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్ సుభాని, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ డి వెంకట్ కుమార్, జడ్పీ ఉన్నత పాఠశాలలో లైబ్రరీలో, పీహెచ్సీలో, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. స్వాతంత్ర సాధనకు కృషిచేసిన మహనీయులను మననం చేసుకున్నారు. పలు టిడిపి, ఎన్డిఏ, వైసీపీ, జనసేన పార్టీ నాయకులు తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో ఇండోసాక్సన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు, కరస్పాండెంట్ ఎంజె జార్జ్ పురవీధుల గుండా తిరంగ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డి లక్ష్మీనారాయణ, ఆర్ఐ శివకుమార్, నాయకులు వీరమల్లు నరసింహారావు, కొడాలి వినోద్, కోడూరు శేషుబాబు, సత్యవోలు నాగలక్ష్మి, పరసా విశ్వేశ్వరరావు, దావు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్ఎం రాణి కి ప్రతిభా పురస్కారం



**జయభేరి, కైకలూరు:**

ముదినేపల్లి మండలంలో ఏఎన్ఎంగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా నిమ్మగడ్డ ఎలినరాణికి ప్రభుత్వం ప్రతిభా పురస్కారం లభించింది. 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏలూరు పేరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వి చేతుల మీదగా ముదినేపల్లి పీహెచ్సీ పరిదిలో ముదినేపల్లి సచివాలయం2లో ఏఎన్ఎంగా పనిచేస్తున్న ఎలీనరాణికి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈమెను ముదినేపల్లి వైద్య సిబ్బంది అభినందించారు.

## స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనమునందు అధ్యక్షుడు ఎన్విటి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. భారత్ మాతాకీ జై అనే నినాదాలతో జేజేలు పలికారు. అధ్యక్షుడు ఎన్విటీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ స్వాతంత్ర దినోత్సవాన్ని పండుగగా జరుపుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని, స్వతంత్ర సమరయోధులు త్యాగ ఫలాలను గుర్తుంచుకోవాలని వారి ఆశయ సాధనకై నిరంతరం యువత ముందుండాలని సందర్భంగా వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమామహేష్, డాక్టర్ రవి ప్రకాష్, భాస్కర్ రెడ్డి, మాకం మహేష్, డైరెక్టర్ వాసు, రాక్ స్టార్ రమేష్, చందు నాయక్, కరాటే మాస్టర్ శ్రీను, ఖాజా, లక్ష్మణ్, నరేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వల్లమళ్ల ఆంజనేయులు, డాన్స్ మాస్టర్ జగన్, కిరణ్, శివ, శ్రీనయ్య, రాజకుమార్, ఈశ్వర్ ,కన్నా, శివా, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు, కళాకారులు, క్రీడాకారులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో పేద విద్యార్థినికి 15వేల రూపాయలు అందజేత

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పేదరికం చదువు అడ్డుకాకూడదని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు పడమటిపల్లి గ్రామానికి చెందిన సంతోష్ కుమార్ లక్ష్మీల కుమార్తె త్రిబుల్ ఐటీ సాధించి ఉన్నత చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న లయన్స్ క్లబ్ దేవరకొండ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం 15వేల రూపాయలను అందించి ఉన్నత చదువుల లో రాణించాలని తెలిపారు బాలికలు విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు త్రిబుల్ ఐటీ లాంటి ప్రతిష్టాత్మకమైనటువంటి కళాశాలలో పేద గ్రామీణ ప్రాంతం నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యర్థించిన గ్రామానికి చెందిన సంతోష్ లక్ష్మీలా కుమార్తె పుష్పాల మనోన్మయి కి మంచి భవిష్యత్తు ఉందని ప్రతి విద్యార్థిని పట్టుదల కృషి అంకితభావంతో విద్యనభ్యసించి తల్లిదండ్రులతో పాటు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అబ్దుల్ కలాం కలలు కనండి సహకారం చేయడం కోసం కష్టపడేండని నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయుడు లయన్




నారాయణ సింగ్ సైతం అయిదు వేల రూపాయలను అందించారు.
ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ ,కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి చిలుకూరి నిరంజన్ ,నారాయణ సింగ్, హెచ్ఎం చిన్న లయన్స్ సభ్యులు కుంచకూరి లక్ష్మణ్, లకుమారపు మల్లయ్య, కర్నాటి గోవర్ధన్ ,వనం శ్రీనివాసులు, నారాయణ సింగ్, పాఠశాల ఉపాధ్యాయులు వాసుదేవ్, అంజయ్య, లచ్చిరాం ,మనోహర్ కుమార్, ప్రతాప్ రెడ్డి, రష్యా వీర్, శైలు, పద్మా రెడ్డి, కృష్ణ, శివ, సర్దార్ సింగ్ నారాయణ సింగ్, కలేముల, తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యోజన లక్ష్యం

- బైక్ ర్యాలీని ప్రారంభించిన అమరం మోహన్ రెడ్డి

**జయభేరి, మేడ్చల్ :**

దేశభక్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యోజన లక్ష్యం అని బీజేపీ మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో జిల్లా అధికార ప్రతినిధి కావేరి శ్రీధర్, బిజెవైఎం మున్సిపల్ అధ్యక్షుడు బట్టికడి విక్రమ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి పాల్గొని జెండాఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. అనంతరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ వంద లాది సంవత్సరాలు బ్రిటీష్ పాలకుల చేతిలో బందీలుగా దుర్భర జీవితాన్ని కొనసాగించిన లక్ష లాది మంది



స్వాతంత్ర్య సమరయోధుల, అమర వీరుల బలిదానాల ఫలితంగా ఈ రోజు దేశంలో ప్రతీ ఒక్కరు స్వేచ్ఛ వాయువులు పీల్చుకోగలుగు తున్నారని అన్నారు. నాటి బ్రిటీష్ల హయాంలో మువ్వన్నెల జెండా చేతబడితే కారాగాల్లో వేసి చిత్రహింసలకు గురిచేసే వారని, రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్య పతనానికి దేశభక్తి భావవే కారణమైందని అన్నారు. అంతటి మహోన్నత చరిత కలిగిన మువ్వన్నెల జెండాను ప్రతీ ఒక్కరు తమ ఇళ్లపై, కార్యాలయాలపై, వాహనాలపై ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్, కౌన్సిలర్ అమరం సరస్వతి, భాజపా సీనియర్ నాయకులు కిషన్, బండారి నరేష్, బిజెవైయం మున్సిపల్ ఉపాధ్యక్షులు పిట్ల అశోక్, చింత శ్రీకాంత్, బిజెవైయం నాయకులు భానుప్రసాద్, అరుణ్, ప్రవీణ్, రాజేష్, ప్రదీప్, నాని, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## 78 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జయభేరి, కైకలూరు:**

కైకలూరు నియోజకవర్గం లో... స్వాతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న.. ఎమ్మెల్యే కామినేని.. ప్రభుత్వ పాఠశాలలో.. ఎమ్మార్వో ఆఫీసులో ప్రైవేటు ఆఫీసుల్లో కామినేని జండా వందనం చేశారు.. ఆయన. మన దేశం.. మన నినాదం ఒకటే అన్నారు ప్రజలకు వందే భరత్ అందరికి ఉండాలని ఆశించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో గురువారం స్థానిక లయన్స్ కంటి భవనంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జాతీయ జెండాను అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ ఎగరవేయగా సభ్యులతో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్ సేవలను నిర్వహిస్తుందని స్వాతంత్ర పోరాటంలో అమరులైన ఎందరో అమరవీరులకు నివాళులర్పిస్తున్నామని తెలిపారు. త్యాగధనుల ప్రాణ త్యాగాలపై స్వాతంత్రం వచ్చిందని నేటి స్వాతంత్రం ఫలాలు ప్రతి ఒక్కరికి అందాయాలను అందాలని అన్నారు అందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సేవలందిస్తూ




ప్రజా ప్రభుత్వాలు నిర్వహిస్తూ స్వాతంత్ర సంబరాలలో స్వేచ్ఛ వాయువులను పిలుస్తూ భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచింది అన్న ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి చిలుకూరు నిరంజన్, జోన్ చైర్మన్ మనం బిక్షమయ్య , గాజుల రాజేష్, చీదర్ల వెంకటేశ్వర్లు, బెజవాడ నరేందర్ ,కర్నాటి గోవర్ధన్ ,కుంచకూరి లక్ష్మణ్, రాజు, శివ, హరి, రమేష్, లకుమారపు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**జయభేరి, ఉప్పల్ :**

78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉప్పల్ హనుమాన్ నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ 10వ డివిజన్ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి జాతీయ జెండావిష్కరణ చేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అనేక మంది అమరవీరుల త్యాగల ఫలితంగా నేటి స్వాతంత్ర ఫలాలని ఆమె అన్నారు. అమరుల స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్ళడమే మనం వారికి అర్పించే ఘన నివాళి రజితా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ కాలనీ అసోసియేషన్ నెంబర్స్ చీపురుపల్లి నాగరాజు, గంటా రవీందర్ రెడ్డి, కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, తరువు రమేష్, తోలుపునూరి నవీన్ గౌడ్, ఎస్.కె కాసిం వల్లి, పెద్ది అమరేందర్ రెడ్డి, ఇట్టి రెడ్డి రామచంద్రారెడ్డి, వీరగూడెం కృష్ణా ముదిరాజు, తండు రాము గౌడ్, కనికె శ్రీరాములు, జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ వారి ఆధ్వర్యంలో 78 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తౌనుకునూరి విజయ, వాసవి క్లబ్ అధ్యక్షులు నీలా బిక్షమయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి







కొత్త సుబ్బారావు, వాసవి వనిత క్లబ్ కార్యదర్శి మంచి కంటి పద్మ, వాసవి క్లబ్ కార్యదర్శి ఆతుకూరి ఆంజనేయులు, కోశాధికారి కందెసత్యం, అర్థం రమేష్, జోన్ చైర్మన్ నీలా సంజీవ, ఐపీసీ బెలీదేమాధవి, వాసవి క్లబ్ నల్లగొండ ఇన్చార్జి లకుమారపు మల్లయ్య, సుకన్య మేడం, జోన్ చైర్మన్ ఆలంపల్లి పద్మ, గట్టు మోహనయ్య, గోవింద్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పురపాలక సంఘం నుండి మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్ రాజు, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు.

# 'ఒక విధ్వంసం 1056 బై 90' పుస్తక ఆవిష్కరణ

**జయభేరి, హైదరాబాద్ :**

సుప్రీం కోర్ట్ రిట్ పిటిషన్ పై 'ఒక విధ్వంసం 1056 బై 90' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. రోగాలు నయం చేసే ఔషధాలు తయారు చేసే కంపెనీలు గ్రామాల్లో సృష్టిస్తున్న విధ్వంసాన్ని 1056/ 90 పుస్తకం కళ్లకు కట్టినట్టు వివరించింది. ప్రొఫెసర్ హరగోపాల్ చేతుల మీదుగా 'ఒక విధ్వంసం 1056 బై 90' పుస్తకాన్ని రచయిత సమయమంత్రి చంద్రశేఖర శర్మ ఆవిష్కరింపచేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ ఆవిష్కరించిన ఈ పుస్తకం తొలి ప్రతిని ఆంధ్రజ్యోతి సంపాదకులు డాక్టర్ కే శ్రీనివాస్ అందుకున్నారని రచయిత నగరంలో విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. పారిశ్రామికరణ, ఫార్మా ఎస్ఈజీలు కాలుష్య కారకాలుగా మారి గ్రామాలకు గ్రామాలను ఎలా నాశనం చేస్తున్నాయో, కడుపులో బిడ్డ మొదలు భూమి మీద ఉన్న సకల ప్రాణికోటిని ఎలా ధ్వంసం చేస్తున్నాయన్న విషయ లోతులను స్పృశిస్తూ ఈ పుస్తకం వివరిస్తుంది. ఒక్క ఇంగ్లీష్ లో తప్పితే వాతావరణ కాలుష్యంపై తెలుగులో ఇంత పరిశోధనాత్మకంగా పుస్తకాలు వెలువడటం అరుదు. అలాంటిది సీనియర్ జర్నలిస్ట్ సమయమంత్రి చంద్రశేఖర్ శర్మ తెలుగులో పర్యావరణంపై రాసిన పరిశోధనాత్మక పుస్తకం కావటం విశేషం. రాబోయే తరాలకు మనం ఎటువంటి వికృతిని వారసత్వ సంపదగా ఇస్తున్నామన్న విషయాన్ని తెలియజేసేలా ఉన్న ఈ పుస్తకం అద్భుతంగా ఉందని పుస్తకావిష్కరణలో పాల్గొన్న అతిథులంతా అభిప్రాయపడ్డారు. ఉన్న ప్రకృతి సంపదనంతా దోచేయటాన్ని అభివృద్ధిగా పిలుచుకోవటం అంటే భవిష్యత్ ఏమవుతుందంటూ పుస్తకావిష్కర్త హరగోపాల్ చేసిన ప్రసంగం అందరినీ ఆలోచింపచేసేలా సాగింది. హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న పటాన్చెరులోని ఫార్మా కంపెనీలు కాలుష్య కాసారాలుగా మారినా మన సమాజం ఎందుకు స్పందించటం లేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. సమాజం స్పందించటాన్ని మరచిపోయిందని ఆయన విచారం వ్యక్తంచేశారు. మనం మొద్దుబారి పోయామా? అని ఆయన ప్రశ్నించారు.



ప్రొ. హరగోపాల్ మాట్లాడుతూ ఇదొక కనువిప్పు కలిగించే పుస్తకం, ఆవేదనను కల్గించే పుస్తకం, కర్మాగారాలు జీవితాలను విధ్వంసం చేస్తున్నా ప్రజా స్పందన కరువైంది, ఈ సమాజానికి ఏమైంది, మనం మొద్దుబారిపోయామా అని ఆయన ప్రశ్నించారు. మనము ప్రకృతిని కాపాడి, పూజించే సమాజం నుండి వచ్చాము. ఇప్పుడు అదే ప్రకృతిని శాసించే వరకు, విధ్వంసం సృష్టించే వరకు పోయాం అని ఆయన తన ఆవేదనను వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరిట చేసే పర్యావరణ, కాలుష్య విధ్వంసం సహించరానిది. ఇదొక తప్పు మోడల్. దీనిని మనం సమీక్షించుకోవాలి అన్నారు. ఈ కాలుష్య విధ్వంస కేవలం పటాన్ చెరులోనే కాదు




ప్రపంచం మొత్తం జరుగుతుంది. ఔషధాలు తాయారు చేసే కంపెనీలే జబ్బులను అంటకడుతున్నాయి అని ప్రొ. హరగోపాల్ అన్నారు. ఇలాంటి విషయాలపైనా విస్తృతంగా ప్రచారం జరగాలన్నారు. మనకు స్పందించే మానవత్వం కావాలన్నారు ఆయన. పర్యావరణ వేత్త డా. కలపాల బాబూరావు మాట్లాడుతూ.. అమెరికాలో 2 కోట్ల మంది ప్రజలు రోడ్డెక్కితే పర్యావరణ, పనిలో భద్రతా చట్టాలొచ్చాయి. ప్రజలు ఉద్యమించనిదే మార్పు రాదని గుర్తుచేశారు. అననుకూల పరిస్థితులలో శర్మ ఫార్మా బాధిత ప్రజల విషాదాన్నీ, వారి పట్ల వివక్షనీ వెలుగులోకి తేవడానికి చేస్తున్న ఈ ప్రయత్నం తెలుగు ప్రజలందరికీ చేరాలన్నారు. అభివృద్ధి పేరుతో ప్రాథమిక అవసరాలైన గాలీ, నీరూ విషమయం కావడం, రక్షించ వలసిన వ్యవస్థల వైఫల్యం, ప్రజా వ్యతిరేక ధోరణీ అందరూ తెలుసుకున్నప్పుడే శర్మ చేస్తున్న ఈ ప్రయత్నానికి సార్ధకత అన్నారు. ఇదొక తీవ్ర విషాద పర్యావరణ అన్యాయ నివేదిక. పర్యావరణ అన్యాయమంటే బీద, బలహీన వర్గాల ప్రజలపై అనుచిత కాలుష్య, పర్యావరణ హాని భారం మోపడం. భోపాల్ ప్రమాదంలో ఎందరు మరణించారన్నదానికి స్పష్టమైన అంకెలు ఎలా లేవో, హైదరాబాద్ ఫార్మా బాధితులపైనా అధికారిక గణాంకాలు లేవు. అదొక శాక్రిఫైస్ జోన్. బలి ప్రాంతం. అక్కడ బలైన వారు గుర్తింపుకి కూడా నోచుకోలేదు. రాజ్యాంగమిచ్చిన జీవించే హక్కు వారికి వర్తించ లేదు. ప్రభుత్వ వ్యవస్థలేవీ వారికి రాజ్యాంగ రక్షణ కల్పించ లేదు. వారి ప్రాణాలకన్నా కంపెనీల లాభాలకే ప్రాధాన్యత. ఇది రాజ్యాంగ ప్రజాస్వామ్య వికృత రూపం అన్నారు. అభివృద్ధి పేరుతో, తాత్కాలిక ఆలోచనలతో పర్యావరణ, మానవ విధ్వంసచేసే కంపెనీల పట్ల ప్రభుత్వాలు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నాయని ఆంధ్రజ్యోతి ఎడిటర్ డా. కె. శ్రీనివాస్ అన్నారు.

మనదేశంలో ఎన్నో వ్యవస్థలు ఉన్నప్పటికీ ఈవిషయంలో న్యాయం జరగడం లేదని ఇండియా టుడే మాజీ అసోసియేట్ ఎడిటర్ జి. రాజశుక అన్నారు. ప్రొఫెసర్ జి. విజయ్ మాట్లాడుతూ.. ప్రాణాలను కాపాడే మందులను తాయారు చేసి విదేశీయుల ప్రాణాలను కాపాడుతూ, కాలుష్యంతో స్థానిక ప్రజల ప్రాణాలు తీస్తున్న కంపెనీల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. పుస్తక రచయిత సమయమంత్రి చంద్రశేఖర శర్మ మాట్లాడుతూ.. అభివృద్ధికి, పర్యావరణానికి మధ్య ఒక సమతుల్యత సాధించాల్సిన అవసరం ఉందన్న డిమాండ్తో పర్యావరణ పరిరక్షణ కోసం వచ్చినదే పటాన్చెరు బొల్లారం కాలుష్య వ్యతిరేక పోరాటమన్నారు. ఈ ప్రజాపోరాటం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మొదటిది. స్థానిక ప్రజలు, బాధిత రైతులకు పౌర సమాజం బాసటగా నిలిచిందని గుర్తుచేశారు. పటాన్చెరు బొల్లారం రిట్ పిటిషన్ 1056/1990 సుప్రీంకోర్టులో విచారణకు వచ్చి అనేక కీలకమైన తీర్పులకు కారణమైంది. ఆ తర్వాత తీర్పుల అమలు తీరును పర్యవేక్షణ నిమిత్తమై ఇది హైకోర్టుకు బదిలీ అయింది. ఇలా బదిలీపై వచ్చిన కేసును హైకోర్టు ఒక దశాబ్దం పాటు సమీక్షించింది.

అటుపిమ్మట జాతీయ హరిత ట్రైబ్యునల్ అందుబాటులోకి రావడంతో ఈ కేసుని ఎన్జీటీకి బదలాయించింది. విచారించిన ఎన్జీటీ 2017లో ఒక ప్రాథమిక తీర్పును, ఆ తర్వాత 2022లో కీలకమైన తీర్పును వెలువరించి కేసును కొట్టివేసింది. ఈ రిట్ పిటిషన్ అనేక అంశాలతో ముడిపడి ఉంది. ప్రజల జీవన స్థితిగతులు, ఆరోగ్యం, పంట భూములు, పశువులు, చెరువులు, కుంటలపై నేరుగా ప్రభావం ఉంది. ఇన్నేళ్లయినా బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగకపోవడమే నన్ను ఈ రిట్ పిటిషన్పై దృష్టి సారించేలా చేసింది. గతంలో ఈ కేసుకు సంబంధించిన అంశాల్లో ఎప్పటికప్పుడు పత్రికల్లో వార్తా కథనాలు అందించిన అనుభవం ఉండటం, క్షేత్రస్థాయిలో ఆ ప్రాంతంతో పాటు, అక్కడి ప్రజలతో అనుబంధం ఉండటంతో రెండున్నర దశాబ్దాల కాలంగా స్థానిక పరిస్థితులను ప్రత్యక్షంగా గమనిస్తూనే ఉన్నాను. అందుకే ఈ పుస్తకాన్ని మీముందుకు తీసుకు వచ్చినట్టు తెలిపారు. త్వరలో ఈ పుస్తకం ఇంగ్లీషు అనువాదాన్ని కూడా తెస్తామన్నారు శర్మ. జనచైతన్య పబ్లికేషన్స్ సీఈవో బి. రమేష్ మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సునుద్దేశించి వచ్చే ఏ పుస్తకాన్నైనా తాము పబ్లిష్ చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.



# లక్ష్మీదేవి అమ్మవారి మెప్పు పొందాలంటే

- లక్ష్మీదేవి అమ్మవారి కటాక్షం కోసం హిందువులందరూ ఈరోజు వరలక్ష్మి వ్రతం చేస్తున్నారు. కానీ తెలిసో.. తెలియకో శుక్రవారం రోజున హడావుడిగా ఈ పొరపాట్లు చేస్తే లక్ష్మీదేవి అమ్మవారు ఆగ్రహించి మీ ఇంటిని విడిచిపెట్టి వెళ్లిపోతారు.

హిందూ సంప్రదాయంలో శుక్రవారం రోజును చాలా పవిత్రంగా చూస్తారు. పూజలు, వ్రతాలు, నోములు చేసుకునే వారు చాలా మంగళప్రదమైన రోజుగా శుక్రవారాన్ని భావిస్తారు. శ్రావణ మాసంలోని శుక్లపక్షంలో వచ్చిన ఈ పుత్రద ఏకాదశి అమ్మవారికి చాలా ప్రీతిపాత్రమైనది. కానీ ఈరోజు ఈ పొరపాట్లు చేశారో అమ్మవారి ఆగ్రహానికి బలికావాల్సి ఉంటుంది.

చాలా మంది బిజీ లైఫ్ లేదా తీరిక లేకనో శుక్రవారం ఉదయం నిద్రలేచి పూజగదిలోని విగ్రహాలను, చిత్రపటాలను శుభ్రం చేస్తుంటారు. ఇలా చేయడం శుభప్రదం కాదు. శుభ్రం చేసిన తర్వాత మళ్లీ పసుపు, కుంకుమ పెట్టి పూజిస్తాం కదా అనుకోవచ్చు. కానీ శుక్రవారం రోజున అలా చేస్తే లక్ష్మీదేవి అమ్మవారికి ఆగ్రహం వచ్చి మీ ఇల్లు వదిలి వెళ్లిపోతుందని శాస్త్రాలు చెప్తున్నాయి. కాబట్టి శుక్రవారానికి ఒక రోజు లేదా రెండు రోజుల ముందు పూజగదిలోని విగ్రహాలు, చిత్రపటాలను శుభ్రం చేసుకోవడం ఉత్తమం.

**బయట పడేశారో.. డబ్బుని విసిరేసినట్లే**

శుక్రవారం రోజున పూజగదిని శుభ్రం చేయడం ఒక తప్పిదమైతే.. ఇంట్లో పగిలిన దేవుళ్ల పటాలు, డ్యామేజ్ అయిన చిన్న విగ్రహాలను గుడి వద్దకి లేదా చెట్ల వద్దకో తీసుకెళ్లి పెట్టడం చేస్తుంటారు. ఇలా చేస్తే ఇంట్లోని లక్ష్మీదేవిని బయటికి తీసుకెళ్లి.. బయటి నుంచి దరిద్రాన్ని ఇంట్లోకి ఆహ్వానించినట్లు అవుతుందని శాస్త్రాలు చెప్తున్నాయి.

**సంధ్యా సమయం.. డోర్స్ ఓపెన్**

పల్లెటూర్లలో సంధ్యా సమయంలో ఇంటి ప్రధాన ద్వారం తెరిచే ఉంచుతారు. కానీ సిటీల్లో ప్రైవసీ, సెక్యూరిటీ కారణాలు చెప్పి తలుపు ఎప్పుడూ మూసి ఉంచుతారు. కానీ సంధ్యా సమయంలో దీపాలు వెలిగించేటప్పుడు ఇంటి ప్రధాన ద్వారం తెరిచి ఉంచితే లక్ష్మీదేవి మీ ఇంటికి వస్తుందని పండితులు చెప్తున్నారు. ఒకవేళ ఆ సమయంలో మీరు తలుపులు మూసి ఉంచితే.. లక్ష్మీదేవి మీ గడప తొక్కదు.

**లక్ష్మీదేవిని మీ చేతులతో ఇవ్వొద్దు**

హిందువులు సాధారణంగా గృహ ప్రవేశాలను శుక్రవారం రోజున ఎక్కువగా పెట్టుకుంటూ ఉంటారు. ఆ కార్యక్రమానికి మీరు హాజరైతే ఎట్టి పరిస్థితుల్లో లక్ష్మీదేవి చిత్రపటం లేదా ప్రతిమలను గిఫ్ట్‌గా వాళ్లకి ఇవ్వొద్దు. ఒకవేళ ఇచ్చారో.. మీ చేతులతో మీరే లక్ష్మీదేవిని వదులుకున్నట్లు అవుతుంది. కాబటి శుక్రవారం బహుమతులు ఇచ్చేటప్పుడు కాస్త జాగ్రత్తగా ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవడం మంచిది.

**డబ్బులు ఇవ్వొద్దు.. తీసుకోవద్దు**

శుక్రవారం రోజున డబ్బును ఇవ్వడం లేదా తీసుకోవడం కూడా చిక్కులు తెచ్చిపెట్టేదే. ఒకవేళ మీరు ఇతరులకి శుక్రవారం డబ్బు ఇస్తే.. మీ అంతకి మీరే లక్ష్మీదేవిని వదులుకున్నట్లు అవుతుంది. ఒకవేళ అప్పుగా మీరు తీసుకుంటే.. ఇక అప్పు దారిద్ర్యం మిమ్మల్ని వెంటాడుతుంది. కాబట్టి ఆర్థిక వ్యవహారాలకి శుక్రవారం దూరంగా ఉండటం ఉత్తమం. మరీ ముఖ్యంగా సంధ్యా సమయంలో ఎలాంటి డబ్బు వ్యవహారాలు చేయొద్దు. ఒకవేళ చేస్తే లక్ష్మీ కటాక్షానికి మీరు దూరం కావాల్సి వస్తుంది.

**లక్ష్మీదేవి అమ్మవారి మెప్పు పొందాలంటే**

లక్ష్మీదేవి అమ్మవారి మెప్పు పొందాలంటే ప్రతి శుక్రవారం మీరు నియమనిష్ఠలతో కొన్ని పనులు చేయాలి. సాయంత్రం వేళ లక్ష్మీదేవిని అష్టోత్తర నామాలతో పూజించాలి. ఆ తర్వాత ఐదుగురు ముత్తైదువులకి పుసుపు కుంకుమలతో కలిపి తాంబూలం ఇచ్చి ఆశీర్వాదం తీసుకోవాలి. పూజ మందిరంలో నిత్యం దీప కాంతులతో వెలుగు ఉండేలా చూసుకుంటూ నియమనిష్ఠలతో అమ్మవారిని పూజిస్తూ ఇంట్లోకి ఆహ్వానించాలి.



# ఎంతో మంది త్యాగాల ఫలితమే నేడు భారత స్వాతంత్ర్యం

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పార్టీశ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి హాజరై, జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం మేడిపల్లి కమలానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛదనంపచ్చదనం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలను, సర్టిఫికెట్లను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో మహానుభావులు, పరాయి దేశపు పాలనలో బానిస సంకెళ్ల నుంచి విముక్తి కొరకై, వీరోచితమైన పోరాటాలతో సాధించిన స్వాతంత్ర్యానికి 78 సంవత్సరాలు... స్వేచ్ఛను ప్రసాదించిన అనేక మంది స్వాతంత్రసమరయోధుల త్యాగం చిరస్మరణీయం అని అన్నారు. వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ ముందున్న భావితరాలకు జాతీయ సమైక్యతను చాటుతూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవిత గాథలను మనందరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మనోరంజన్ రెడ్డి, జావేద్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, బాలరాజు, గడీల జగన్ రెడ్డి, జోగిరెడ్డి, మల్లం వెంకటేష్ గౌడ్, శ్యామల సాయిలు, నరసింహ, శంకర్ రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మేయర్




**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకలలో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగర వేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. ఆంగ్లేయుల చెర నుంచి 1947 ఆగస్టు 15న భారత దేశానికి విముక్తి కలిగించి, యావత్ భారతానికి స్వేచ్ఛా వాయువుని అందించారన్నారు. ఆ మహనీయుల ప్రాణత్యాగం, ఎంతో మంది పోరాట యోధుల పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ కార్పొరేషన్ ప్రజలందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం అనే దృశ్యం మనసుకి ఎంతో అద్భుతమైన భావన కలిగిస్తుంది. నూట నలభై కోట్ల మంది సహ భారతీయులతో కలిసి ఈ గొప్ప జాతిలో మనం ఒక భాగమన్న ఆనందానికి పతాకావిష్కరణతో కలిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, మున్సిపల్ కమీషనర్ రామలింగం, స్థానిక కార్పోరేటర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని కార్పొరేట్ శక్తులు చూస్తున్నాయి

- టీపీసీసీ మహేశ్ కుమార్ గౌడ్
- టీపీసీసీ ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో వేడుకలు





**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 15:**

78వ స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్ట్ 15 గురువారం వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారుఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దాన్ నాగేందర్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, సర్వే సత్యనారాయణ, మాజీ కేంద్రమంత్రి, మధు యాష్కి, మాజీ ఎంపీ దానం నాగేంధర్ ఎమ్మెల్సీ ఎస్కే అఫ్జలుద్దీన్ ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్, డాక్టర్ మహ్మద్ ఐజాజ్ ఉజ్ జమాన్ సెక్రటరీ టీపీసీసీ, ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ మొహమ్మద్.ఇమ్తియాజ్ కార్యదర్శిటీపీసీసీ, ముక్తేర్ అహ్మద్ కార్యదర్శి టీపీసీసీ, శ్రీధర్ కుమార్, మొ.హషమ్ అల్వీ మొహమ్మద్ షకీల్ అందరూ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ఇతరులు కూడా ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం. నెహ్రూ ప్రపంచంలోనే దార్శనికత, దూరదృష్టి కలిగిన నాయకుడు. స్వేచ్ఛతో సంబంధం లేని వారు నేడు దేశాన్ని పాలిస్తున్నారు కార్పొరేట్ శక్తులు దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నాయి. జోడో యాత్ర, న్యాయ యాత్రలతో రాహుల్ గాంధీ కోట్లాది ప్రజల హృదయాల్లో నిలిచారని కొనియాడారు. అధికారంలోకి రాకపోయినా ప్రతిపక్ష నేతగా దేశ ప్రజల కోసం పోరాడుతున్నారు. అందరూ చేయాలి రాహుల్ గాంధీకి మద్దతు ఇవ్వండి. సోనియా గాంధీ లేకుండా తెలంగాణ ఈరోజు వచ్చేది కాదు. పదేళ్లలో తెలంగాణ రాజ్యాంగాన్ని తగులబెట్టారు. అందుకే ప్రజలు మళ్లీ కాంగ్రెస్‌కు పట్టం కట్టారుయువ సీఎం రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేశారు. దళిత నేత భట్టి విక్రమార్కను డిప్యూటీ సీఎం చేశారు. ఆగస్టు 15లోపు రెండు లక్షలు చేస్తానన్న రేవంత్ రెడ్డి హామీ ఈరోజు నెరవేరబోతోంది. సీఎం రేవంత్ రెడ్డికి పీసీసీ తరపున ధన్యవాదాలు, రైతులందరికీ శుభాకాంక్షలు. 100 రోజుల్లో 30 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారుసీఎం రేవంత్‌రెడ్డి అమెరికాలో పర్యటించి వేల కోట్ల పెట్టుబడులు సేకరిస్తూ రాష్ట్రానికి సంపద సృష్టించడంతో పాటు నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చారని, త్వరలో కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.




# సమంత మానసికంగా చాలా స్ట్రాంగ్

అటు వైవాహిక జీవితం విఫలమైనా, ఇటు మయోసైటిస్ వల్ల శారీరక బాధలు ఎదురైనా.. అభ్యంతరకర వార్తలు తనపై ట్రోల్ అయినా.. సామ్ మాత్రం ఎప్పుడూ చలించలేదు. అందుకే ఆమెను శక్తివంతమైన మహిళ అనొచ్చు. నాగచైతన్య, శోభితా ధూళిపాళల వివాహ వార్త వచ్చినప్పట్నుంచీ సమంతపై సోషల్‌మీడియా కాన్సన్‌ట్రేషన్ కాస్త ఎక్కువైంది. ఆమెపై నెగెటివ్ పోస్టులు పెడుతున్న వాళ్లు కొందరైతే, ఆమెపై పాజిటీవ్‌గా స్పందిస్తున్న వాళ్లు కొందరు.
వీటన్నింటికీ సమాధానాన్నిస్తున్నట్టు రీసెంట్‌గా తన ఇన్‌స్టాలో ఓ ఫొటోను పోస్ట్ చేసింది సమంత. 'శాంతి, నిశ్శబ్ద మ్యూజియం' అనే కొటేషన్ వున్న టీషర్ట్ ధరించిన ఆమె.. తాను శాంతితో కూడిన నిశ్శబ్ద మ్యూజియం లాంటి దాన్ననీ.. అనవసర రూమర్స్ ఎన్ని వచ్చినా ప్రశాంతంగా ఉండటం తన నైజమని చెబుతూ, గాగుల్స్‌తో గర్వంగా నవ్వుతున్న ఫొటో షేర్ చేసింది సమంత. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ ఫొటో బాగా వైరల్ అవుతున్నది.





# బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధం

అచ్చ తెలుగు అందం శ్రీలీల అనతికాలంలోనే తెలుగు చిత్రసీమలో అగ్ర నాయికగా ఎదిగింది. అయితే ఈ అమ్మడు నటించిన చిత్రాలు ఆశించిన స్థాయిలో సక్సెస్‌కాకపోవడంతో రేసులో కాస్త వెనకబడింది. అయినా ఈ భామకు మంచి అవకాశాలే వస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం శ్రీలీల బాలీవుడ్ అరంగేట్రానికి రంగం సిద్ధమైనట్లు తెలిసింది. సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా నటించబోతున్న 'మిట్టి'లో ఆమె కథానాయికగా ఎంపికైందని వార్తలొస్తున్నాయి. బల్వీందర్‌సింగ్ దర్శకత్వం వహించనున్న ఈ సినిమా ప్రీప్రొడక్షన్ పనుల్లో ఉంది. అక్టోబర్‌లో సెట్స్‌మీదకు వెళ్లనుంది. ఈ సినిమా కోసం శ్రీలీలతో సంప్రదింపులు పూర్తయ్యాయని, కథలోని కొత్తదనం నచ్చడంతో ఆమె అంగీకారం తెలిపిందని సమాచారం. శ్రీలీల ప్రస్తుతం తెలుగులో నితిన్‌తో 'రాబిన్‌హుడ్' చిత్రంలో నటిస్తున్నది. రవితేజ 75వ చిత్రంలో కూడా ఆమే కథానాయిక.



# హ్యాట్రిక్‌కు సిద్ధం

నాని, వివేక్ ఆత్రేయ కాంబినేషన్‌లో వచ్చిన 'అంటే సుందరానికీ..' సినిమా అనుకున్నంత ఆడలేదు. అయితే.. వివేక్ ఆత్రేయ టేకింగ్‌పై మాత్రం ప్రశంసలొచ్చాయి. వీరిద్దరి కలయికలో వస్తున్న రెండో సినిమా 'సరిపోదా శనివారం'. ఈ నెల 29న సినిమా విడుదల కానుంది. ఇది పూర్తిగా ఒక ఫిక్షనల్ విలేజ్ నేపథ్యంలో సాగే సినిమా అని సమాచారం. ఇందులో నాని పాత్ర అత్యంత శక్తిమంతంగా దర్శకుడు డిజైన్ చేసినట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం ద్వితీయశ్రేణి హీరోల్లో నాని ముందున్నారు. రీసెంట్‌గా 'దసరా' సినిమాతో వంద కోట్ల మార్కును కూడా దాటేశారు. దసరా, హాయ్‌నాన్న సినిమాలతో వెంటవెంటనే హిట్లు అందుకున్నారు. ఇప్పుడు 'సరిపోదా శనివారం' కూడా హిట్ అయితే హ్యాట్రిక్ హీరోగా అవతరిస్తారు. అందుకే ఈ సినిమాకోసం నాని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సినిమా సినిమాకూ క్రేజ్ పెంచుకుంటూ దూసుకెళ్తున్న నాని రాబోవు సినిమాల విషయానికొస్తే.. సుజిత్ దర్శకత్వంలో ఆయన ఓ పాన్ ఇండియా సినిమా చేయనున్నారు. ఆ సినిమా బడ్జెట్ వందకోట్ల పైమాటేనట. అలాగే తనకు 'దసరా' లాంటి బ్లాక్‌బాస్టర్ ఇచ్చిన శ్రీకాంత్ ఓదేల దర్శకత్వంలో కూడా నాని ఓ సినిమా చేయనున్నాడు. ఆ సినిమా బడ్జెట్ 150కోట్లు అని టాక్.

# షారుఖ్ 11 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టిన 'స్త్రీ 2'

బాలీవుడ్ నటులు రాజ్ కుమార్ రావు, శ్రద్ధా కపూర్, పంకజ్ త్రిపాఠీ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం 'స్త్రీ 2'. బ్లాక్ బస్టర్ మూవీ 'స్త్రీ' సీక్వెల్‌గా ఈ చిత్రం వచ్చింది. ఐదేళ్ల కిందట బాలీవుడ్‌లో వచ్చిన 'స్త్రీ' చిత్రం సృష్టించిన రికార్డులు అంతా ఇంతా కాదు. కేవలం పదిహేను కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా రూ.180 కోట్ల రేంజ్‌లో కలెక్షన్‌లు కొల్లగొట్టింది. కామెడీ హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిన ఈ సినిమా హిందీ జనాలను విపరీతంగా ఆకట్టుకుంది. ఇప్పుడు ఇదే సినిమాకు సీక్వెల్ రావడంతో భారీ అంచనాలు ఉన్నాయి. ఇండిపెండెన్స్ కానుకగా ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ చిత్రం విడుదలకు ముందే అరుదైన రికార్డును అందుకుంది. ఈ సినిమాపై ఉన్న భారీ అంచనాల వలన మేకర్స్ అభిమానుల కోసం పెయిడ్ ప్రీమియర్స్ షోలను ఏర్పాటు చేశారు. అయితే ఈ పెయిడ్ ప్రీమియర్స్ బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకోవడమే కాకుండా 2013 నుంచి సుమారు 11 ఏళ్ల పాటు షారుఖ్ ఖాన్ పేరిటా ఉన్న రికార్డును బద్దలుకొట్టింది. కేవలం పెయిడ్ ప్రీమియర్స్‌తో రూ.10 కోట్ల వసూళ్లను రాబట్టింది. దీంతో దేశంలోనే మొదటిసారి అత్యధిక కలెక్షన్లు వసూలు చేసిన పెయిడ్ ప్రీమియర్స్ చిత్రంగా బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద నిలిచింది. అంతకుముందు ఈ రికార్డు షారుఖ్ చెన్నై ఎక్స్‌ప్రెస్ (రూ. 8 కోట్లు) సినిమాపై ఉంది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com